క్లుప్తంగా

కార్యకర్తలకు అండగా ఉంటా

బీబీనగర్: కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని పడమటిసోమారం గ్రామానికి చెందిన ఆల్వా బస్వారెడ్డి మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బస్వయ్య, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రామకృష్ణారెడ్డి, కొండల్, కిషోర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

చౌటుప్పల్ : మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బట్టపోతు రాములు వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారెడ్డి అండాలుసాయిరెడ్డి, ఉపసర్పంచ్ నిమ్మల మమతాశేఖర్, బట్టపోతు కరుణ, విజయ్‌విక్రమ్, వరుణ్, కల్పన, ఎం.ఏ.ఖయ్యూం, నర్సింహ, నర్సిరెడ్డి, శ్రీధర్, మధు, దశరథ, శంకరయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలకు బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రూ. 24వేల విలువైన ప్రింటర్‌ను సొసైటీ గౌరవ సలహాదారుడు పీకే మెహర్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, ఆర్గనైజర్ వేముల సైదులు, ప్రధానోపాధ్యాయుడు కనకసేన, ఉపాధ్యాయుడు గణేష్, గోపాల్‌రెడ్డి, యోగితా బాలి, భార్గవి, మల్లిక, శివకుమార్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

భువనగిరి : వలిగొండ మండలంలోని మొగిలిపాకలో రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మొగిలిపాక మల్లమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, భిక్షపతి, జక్కుల శంకరయ్య, మొగిలిపాక రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కంచె ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : తిరుపతికి మెట్ల మార్గంలో కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం శివసేనా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్, విజయ్, హరికాంత్, షణ్ముక్, ఆదిత్య, ఆదర్శ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుగుతుంటే ఓర్వలేకనే అక్రమ కేసులు

సంస్థాన్ నారాయణపురం: ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార సంఘం చైర్మన్ జానయ్యయాదవ్ రాజకీయంగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక అక్రమంగా కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అణిచి వేసే ధోరణి సరికాదన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గణం నరసింహ, బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు విరమల్ల కార్తిక్, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకష్ణ, బద్దుల కష్ణకుమార్ , అందే నరేశ్, బైకన్ నరేందర్, నల్లబోతు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు పండరి ప్రధాన కార్యదర్శి నాగార్జున పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

ఆలేరురూరల్ : దళితులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు సంగి నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఈకార్యక్రమంలో బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి కార్తిక్, సోమరుషి, సంగి రంజిత్, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలేరులో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే

మోటకొండూర్: ఆలేరులో మళ్లీ ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి కృష్ణ, సుధీర్, యాదిరెడ్డి, నర్సింగ్ యాదవ్, మధు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సంజీవపై బుధవారం పలువురు పాలకవర్గ సభ్యులు బుధవారం అవిశ్వాస తీర్మానం చేశారు. మొత్తం 14మంది వార్డుసభ్యులు సర్పంచ్‌కు గాను సర్పంచ్‌తో పాటు 7గురు సభ్యులు తీర్మానంపై సంతకాలు చేశారు.

పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు

రామన్నపేట : మండలకేంద్రంలోని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్, క్రిష్ణవేణి హైస్కూల్‌లో బుధవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలికలు, బాలురకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించుకున్నారు. ఉపాధ్యాయులురాఖీ పౌర్ణమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీపౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాంటెంటెంట్లు తిరుగుడు మల్లికార్జున్, గంగుల నరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు జేవీఎస్ఎస్ మణి, మల్లేశం, అస్మా తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని పలు పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీగౌతమి ఉన్నత పాఠశాల నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాఖీ పౌర్ణమి ఎంతో పవిత్రమైంది

చౌటుప్పల్ : రాఖీ పౌర్ణమి(రక్షాబంధన్) ఎంతో పవిత్రమైందని ట్రినిటీ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ.కృష్ణారావులు అన్నారు. స్థానిక ట్రినిటీ విద్యా సంస్థల్లో బుధవారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. నీవు నాకు రక్షా నేను నీకు రక్షా, మనమంతా దేశానికి రక్షా అంటూ నినాదాలు చేశారు.

అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ: గూడూరు

బీబీనగర్: అన్న చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా బుధవారం గూడూరులోని ఆయన ఇంటి వద్దకు వివిధ గ్రామాల నుంచి మహిళలు చేరుకుని ఆయనకు రాఖీలను కట్టారు.



రామన్నపేట : కృష్ణవేణి హైస్కూల్‌లో రాఖీలు కడుతున్న విద్యార్థినులు



బీబీనగర్ : రాఖీ కట్టిన మహిళలతో గూడూరు నారాయణ రెడ్డి



యాదగిరిగుట్ట : శ్రీగౌతమి ఉన్నత పాఠశాలలో..

భువనగిరిలో రాఖీ సందడి

భువనగిరి : భువనగిరి పట్టణంలో బుధవారం రాఖీ పండుగ సందడి నెలకొంది. ఒక రోజు ముందుగానే పట్టణంలో పండుగ వాతావరణం కనిపించింది. నల్లగొండ రోడ్డు, బస్టాండ్ ఆవరణం, పాత బస్టాండ్, నల్లగొండ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా, వరంగల్–హైదరాబాద్ ప్రధాన రహదారికి ఇరు పక్కల, జగదేవ్‌పూర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున వెలిసి రాఖీ విక్రయ కేంద్రాలు వెలిశాయి. రాఖీ దుకాణాల వద్ద మహిళలు, యువతులు రాఖీలు కొనుగోలు చేశారు. రూ. 5ల నుంచి రూ. 500ల వరకు విలువ చేసే రాఖీలను అందుబాటులో ఉంచారు. అదేవిధంగా స్వీట్ల షాపుల వద్ద రద్దీ నెలకొంది.



రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

అన్నివర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

యాదగిరిగుట్ట : కులాలు, మతాలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లిలో పూసల సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి బుధవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా అందుతున్నాయన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధికి నిధులివ్వడంతో పాటు కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అందుకే మరోసారి కేసీఆరే ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, వైస్ చైర్మన్ కాటంరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

బొమ్మలరామారం : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి , జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. మండలంలోని తూంకుంట గ్రామంలో బుధవారం నిర్వహించిన మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, మత్స్య శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, పొలగాని వెంకటేశ్ గౌడ్ , పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాల్ నర్సింహ, సర్పంచ్ లక్ష్మి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, అంజనేయులు,ఎంపీటీసీ మడిగే నర్సింహులు, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

భువనగిరి : పట్టణంలోని 12వ వార్డుకు చెందిన బీజేపీ కౌన్సిలర్ ఊదరి లక్ష్మీసతీష్, పార్టీ జిల్లా నాయకుడు నీలం రమేష్‌తో పాటు సుమారు 100 మంది బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రామన్నపేట : నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట మండల నాయీబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి సన్మానించారు. భవన నిర్మాణానికి స్థలంను కేటాయించి, నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం స్థలాన్ని గుర్తించి 3గుంటల భూమిని కేటాయించాలని తహసీల్దార్‌కు సూచించారు. నాయీబ్రాహ్మణ వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్‌కు అండగా నిలబడి మూడో సారి బీఆర్ఎస్‌ను గెలిపించడంలో ప్రధానపాత్ర పోషించాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, నాయకులు బందెల రాములు, ఎండీ ఆమేర్, పాలవ్వంచ అంజయ్య, నాయీబ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు కదారి యాదగిరి, ఉపాధ్యక్షుడు పాల్వంచ ప్రతాప్, వేముల అశోక్, మల్లేష్, వావిళ్ల నరేందర్, రాచకొండ సైదులు, రాపర్తి గణేష్, రవి, జంపాల నరేష్, దడిపెల్లి గణేష్, పాల్వంచ అంజయ్య, రాచకొండ రాజేష్, వేముల దశరథ, దాకోజు నాగరాజు, హరిక్రిష్ణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో నాయీబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బీజేపీ ప్రజాప్రతినిధులను, నాయకులను ప్రలోభపెట్టి పార్టీలో చేర్చుకోవడాన్ని నిరసిస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజాప్రతినిధులను అంగట్లో సరుకులాగా కొనుగోలు చేసినట్టుగా ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను కొనుగోలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్ రత్నపురం బలరాం, బోర్ర రాకేష్, పంచెద్దుల బలరాం, పుల్ల శివ శంకర్, రత్నపురం శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, లక్ష్మణ్, సంతోష్, ఎట్టయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ రూ.లక్ష ఆర్థికసాయం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : అర్హులైన మైనార్టీలకే రూ.లక్ష ఆర్థికసాయం ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మజహార్ బుధవారం కలెక్టరేట్ ఏఓ జగన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ రషీద్, హుస్సేన్, ఎండీ ఆబిద్ అలీ, ఎండీ ఎజాజ్ పాల్గొన్నారు. అదేవిధంగా అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలని కోరుతూ ఆత్మకూర్ మండలం రాఘవాపురం గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను గ్రామంలో అధికార పార్టీ నాయకులకే ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో తిరుమలేశ్, స్వామి, కిరణ్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): అర్హులైన బీసీలందరికీ రూ.లక్ష ఆర్థికసాయం ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆర్థిక సాయం కోసం వందల సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటే ఒకటి, రెండు మాత్రమే మంజూరు చేశారన్నారు. లబ్ధిదారుల్లో అనర్హులే ఎక్కువగా ఉన్నారని ఆరోపించారు. ఆయన వెంట నాయకులు సంతోష్, నర్సిరెడ్డి, తిరుమలేష్, మహేష్, శ్రవణ్, మధు, వెంకటేష్, స్వామి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని తొలగించాలని వినతి

భువనగిరిటౌన్ : ఆత్మకూర్ మండలం రాఘవాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి మేడి స్వామిని విధుల నుంచి తొలగించాలని కోరుతూ ఆ గ్రామ యువకులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కొందరు రాజకీయ నేతలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో స్వామి, కిరణ్, మధు, అరుణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన జహంగీర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం అతడి బాల్య మిత్రులు రూ. 50 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు శ్రీమోజు ఆనంద్‌కుమార్, ఉపేందర్, సిద్దుల రాజు, తాహిద్‌పాషా, జలీల్ అహ్మద్, అమర్, శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, లక్ష్మీనర్సింహ స్వామి, నరేందర్, ముజీబ్ తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఆలేరురూరల్ : మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్లు బేతిరాములు, దాసి నాగలక్ష్మిసంతోష్, మోర్తాల సునీతరమణారెడ్డి, కందుల శ్రీకాంత్, పత్తి వెంకటేష్, కుండె సంపత్, సంపత్, అంజన్‌కుమార్, పూల శ్రవణ్, భరత్, నాగరాజు, కృష్ణ, వినయ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన 36 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్ , ఎంపీటీసీ యాస కవిత, తహసీల్దార్ ఆడెపు అండాలు, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు

భువనగిరి : కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందజేసిన వారిలో నాయకులు నరేష్, శివకుమార్, సుధాకర్, చందు, అశోక్, నర్సింహ, కార్తీక, శేఖర్, బాలరాజ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కాంగ్రెస్‌నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఉట్కూరి సురేష్, యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్రె అజయ్, పర్రె రమేష్, యూత్ మండల అధ్యక్షుడు లోకేష్, అంగిడి ఆంజనేయులు, కృష్ణ, మక్బూల్, బాలకృష్ణ పాల్గొన్నారు.

మోటకొండూర్: నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం యూత్‌కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో బుగ్గ శ్రీనివాస్, భూమండ్ల బంగారి, కాంబోజు పరుశరాములు, వట్టిపల్లి మధు, ఆలేటి కుమార్, రేగు మణికంఠ, బొట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : వంట గ్యాస్ ధరలు తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వలిగొండ మండలకేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సుధాకర్,రాచకొండ కృష్ణ, మైసోల్ల మచ్చగిరి, బచ్చు శ్రీనివాస్,బోల్ల సుదర్శన్, డోగిపర్తి సంతోష్ , మారోజు అనిల్ కుమార్,దయ్యాల వెంకటేష్, పోలు నాగయ్య ,మాటూరి కిట్టు, సంకబుడ్డి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని స్థానిక రైల్వేగేటు చౌరస్తాలో మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, శ్రీనివాస్, తోట మల్లయ్య. రమేష్, శ్రావణ్, పగడాల శ్రీనివాస్, సందీప్, మురళి, పస్తం ఆంజనేయులు, పత్తిరాములు, కిషన్, వెంకటయ్య, నందం, రవీందర్, స్వామి, శ్రీను, నరసింహులు, శ్రీధర్, కృష్ణ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని మైలార్ గూడెం గ్రామంలో బీజేపీ నాయకులు బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షా బంధన్ కానుకగా దేశప్రజలకు గ్యాస్ భారాన్ని మోదీ తగ్గించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కాదూరి అచ్చయ్య, బూత్ అధ్యక్షులు ప్రమోద్, క్రిష్ణగౌడ్, రంగ సత్యం, శ్రీను, మధు, మహేష్, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : వంట గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గౌరు శ్రీనివాస్ గుప్తా, బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, మరాఠి అంజయ్య, టీబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, నాయకులు మల్లెపాక సాయిబాబా, తిరుమలేష్, వెంకన్న, శ్రీను, నల్ల మహేష్ పాల్గొన్నారు.

రాజాపేట : వంటగ్యాస్ ధరను తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ చల్మలపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, ఎంపీటీసీ దాచపల్లి రాజు, నాయకులు గాండ్ల నర్సింగరావు, చిగుళ్ల బీరయ్య, కోయ మధు, జడల శేఖర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పీఎం మోదీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరపల్లి శివాజీ, కాస్‌రెడ్డి నర్సింహ, సుర్వి రాజు, దాసోజు వెంకటాచారి, ఏలె నర్సింహ, నాతి లక్ష్మణ్, మంజునాథ్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: వంట గ్యాస్ ధరలు తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెండెం నర్సింహులు,పడాల శ్రీనివాస్, గొర్ల రామ చంద్రం , జక్కుల వెంకటేష్, మల్లేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి పాండుయాదవ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చాన్ పాషా, వెంకటేష్, రాజు, లచ్చయ్య, దూప్ సింగ్, గోపాల్, అచ్చయ్య పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



యాదగిరిగుట్ట రూరల్: మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ఆలేరురూరల్ : హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రజలకు వ్యాపారస్తులకు బుధవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని, బీసీబంధు, దళితబంధు పేరుతో మరోసారి మోసం చేయడానికి కేసీఆర్ నాటకాలు ఆడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎజాజ్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, వెంకటస్వామి, మండల అధ్యక్షుడు కొండ్రాజ వెంకటేశ్వర్లు, ఎంపిపి అశోక్ మండల యూత్ అధ్యక్షుడు లోకేష్, జూకంటి సంపత్, కర్రె అజేయ్ విక్రమ్ పర్రె రమేష్ పాల్గొన్నారు.

వస్తాకొండూర్‌లో పల్లె నిద్ర

గుండాల : మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో మంగళవారం రాత్రి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత వాడలో దళితులతో సహపంక్తి భోజనాలు చేశారు. బుధవారం గ్రామంలో పర్యటించి రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, అనిల్, రామచంద్రయ్య, చిందం ప్రకాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

ఈవీఎంల పనితీరుపై అవగాహన



ఈవీఎం పనితీరుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ వీరాభాయి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో బుధవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లపై(ఈవీఎం) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో తహసీల్దార్ వీరాభాయి ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఏపీఓ నీరజ, నాయకులు బాలచంద్రం, రామేశ్వర్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అంబాల, వంగాల, పాచిల్ల గ్రామాల్లో బుధవారం వెలుగు సిబ్బంది అవగాహన ఓటరు నమోదు ప్రక్రియ, ఈవీఎం మిషన్ల పనితీరుపై అవగాహన కల్పించా కార్యక్రమంలో పాచిల్ల సర్పంచ్ పందుల రేఖ, ఏపీఎం అంజయ్య, భాస్కర్, కొమురయ్య పాల్గొన్నారు.

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : వచ్చే నెల 2, 3 తేదీల్లో చేపట్టనున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ డి.రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే హెచ్–143) మోత్కూరు మండల నూతన కమిటీని బుధవారం మోత్కూరులో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కూరెళ్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఈదునూరి కృష్ణ, ఉపాధ్యక్షులుగా వారాల రాకేష్, కూరెళ్ల విష్ణు, సహాయ కార్యదర్శిగా అవిశెట్టి యాదగిరి, కోశాధికారిగా బొడిగె శ్రీహరి, కార్యవర్గ సభ్యులుగా బోయిని వెంకటేష్, మోత్కూరు రమేష్, గోపాల్దాస్ సాయి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టులను అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ శాఖ అధ్యక్షుడిగా సుధాకర్

భువనగిరి : మండలంలోని నరసాపురంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా మంటిపెల్లి సుధాకర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటి మత్స్యగిరి,పిసరి సుమీల శ్రీనివాస్ రెడ్డి, బుంగపట్ల నరహరి, ఏనుగులు ఉప్పలయ్య, కావటి సత్యనారాయణ, కావటి భిక్షం, సంజీవ,గండు నరేష్, ఎనుగుల నవీన్,కావటి హరీష్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చొల్లేరు గ్రామానికి చెందిన వడ్లకొండ భారతమ్మకు మంజూరైన రూ. 2 లక్షల ఎల్ఓసీని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, సర్పంచ్ తోటకూరి బీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గాయత్రీ హోమం



గాయత్రీ హోమం నిర్వహిస్తున్న పద్మశాలీలు

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలో బుధవారం శ్రీ శివభక్త మార్కండేయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గాయత్రి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మబ్రహ్మణ పురోహితులు గణపతి, వాస్తుపూజ, నవగ్రహారాధన నిర్వహించారు. అనంతరం బొద్దుల వెంకటేశం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రేగొండ జగన్నాధం, అధ్యక్షుడు బొద్దుల భిక్షపతి, ఉపాధ్యక్షుడు కొండ మనోహర్, ప్రధాన కార్యదర్శి బొద్దుల స్వామి, బాలస్వామి, వెంకటేశం, కడవెర్గు కృష్ణ, బొండ్దుల వెంకటేశం, రేగొండ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దెలమ్మ దేవాలయంలో పూజలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మద్దెలమ్మ దేవాలయ వార్షికోత్సవ పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి.కార్యక్రమంలో గోశిక స్వామి, గుర్రం నర్సింహ, గోశిక రవీందర్, గంజి రామచంద్రం, నర్సింహ, కరుణాకర్, వనం రాజు, బాల్యం చంద్రయ్య, వెంకటాచలపతి పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన నాయకులు

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్‌మజహర్‌పాషా, పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ భువనగిరి నియోజకవర్గంలో బలమైన నాయకులకు బీ ఫాం ఇవ్వాలని పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిట్టా మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.